నిజామాబాద్ | కామారెడ్డి



వార్త

# ప్రైవేట్ పాఠశాలల నిలువు 'దోపిడి'

- ★పిల్లల జీవితాలతో చెలగాటం
- ★తెర వెనుక బడాబాబుల హస్తం
- ★గాలికి వదిలేసినా నియమ నిబంధనలు
- ★అనుమతి లేకుండా అదనపు తరగతి గదుల నిర్వహణ
- ★పట్టించుకోని అధికార యంత్రాంగం
- ★బాలికలకు కూడా బాలుర ఏకరూప దుస్తులు




**బిచ్కుంద ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ఒక ప్రైవేటు పాఠశాలకు మాత్రం ఎటువంటి నియమ నిబంధనలు వర్తించవు. పరిమిత తరగతులప్రకారం తరగతులను నిర్వ హించాల్సిన పాఠశాల యాజమాన్యం ఫీజుల మత్తులో పడి నియమ నిబంధనలకు విరుద్ధంగా అదనపు తరగతి గదులు నిర్వ హిస్తున్నారు. వేరే వేరే పాఠశాలలో అడ్మిషన్లు చేయించి ఆ విద్యార్థులను సైతం తమ పాఠశాలలో బోధన చేయడం విడ్డురం. స్కూలు యాజమాన్యం పనితీరు ఎలా ఉందంటే విద్యార్థినులకు సైతం విద్యార్థుల ఏకరూప దుస్తులు ధరించాలని నిబంధనలు పెట్టారు. దీంతో విద్యార్థినులు బాలుర ఏకరూప (యూనిఫామ్) ధరించి పాఠశాలకు రావడానికి ఇబ్బంది పడుతున్నారు. ఒక పాఠశాలలో విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చి ఇంకొక పాఠశాలలో తరగతులను నిర్వహిస్తూ విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతున్నారు. పాఠశాలలో విద్యాబోధనకు భవనాలు లేకుండా విద్యార్థులను ఇతర పాఠశాలలో తమ ఇష్టనుసారంగా తరగతులు నిర్వ హిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసులు చేస్తున్న పాఠశాలను సైతం అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. దీనిపై అధికారుల వివరణ కోరగా కనీసం స్పందించటం లేదు, ఒక పాఠశాల బయట మురికి కాలువలు, బురదమయం మరియు కనీసం ఆడుకోవటానికి క్రీడా మైదానం కూడా లేకుండా ఫైర్ సేఫ్టీ నియమ నిబంధనలు కూడా పాటించకుండా వున్నా విద్యా సంస్థలకు అనుమతి ఇవ్వడం పైఅధికారుల పని తీరుపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి.

# చిన్న వాగు బ్రిడ్జి నిర్మాణం జరిగేదెప్పుడో..?

- ◆కాంట్రాక్టర్ ఎక్కడా..?
- ◆వర్షాకాలం వస్తేనే అధికారుల అత్యుత్సాహం..!
- ◆ఇప్పటి వరకు చేసిన పనులలో నాణ్యత అంతంతే..!





**ప్రభతవార్త, ఇందల్వాయి**

ఇందల్వాయి తాండ గ్రామానికి వెళ్లే రోడ్డు బారీ వర్షాలతో తెగిపోవడం జరిగింది. దీనికి ప్రస్తుత నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే,రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఒక్కకోటి 80లక్షలు మంజూరు చేయడం జరిగింది. కానీ ఇప్పటివరకు పుట్టింగులు వేసి వదిలేశారు. అట్టి పనులలో నాణ్యత కూడా సరిగలేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జి నిర్మాణం ఇప్పటివరకు పూర్తి కాలేదు. మళ్లీ వర్షాకాలం వస్తే తాండకు వెళ్లేందుకు దారి ఉండదు. తాండ గ్రామ స్తులు ప్రస్తుతానికి మట్టి రోడ్డు వేసుకొని కాలం వెళ్లదీస్తున్నారు. అధి కారులు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో అట్టి పనులు నిలిచిపోయాయి. తాండ గ్రామస్తులకు రోడ్డు సౌకర్యం కల్పించేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ సర్పంచ్ చందర్ నాయక్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే మళ్లీ వర్షాకాలం వస్తుంది వున్న రోడ్డు లేకుండా అవుతుందని సర్పంచ్,గ్రామస్తులు వార్డ్ మెంబర్లు,తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ఎండాకాలం సమయంలో అట్టి బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రజల రాకపోకలకు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చందర్ నాయక్ వార్డు మెంబర్లు తాండ గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు బ్లాంకెట్స్ పంపిణీ



**మాక్లూర్, ప్రభాతవార్త**

మాక్లూర్ మండలంలోని మండల ఆఫీస్ వెనకాల గుట్ట ప్రాంతంలో చిన్న చిన్న గుడిసెలో నివసిస్తున్న నిరుపేదలకు ఈడెన్ ఫౌండేషన్ ప్రతినిధులు ఇంటింటికి వెళ్లి వారి కుటుంబాల కొరకు జీసస్ ను ప్రార్థించి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా, ప్రెస్బిటర్ ఇంచార్జ్ రెవరెండ్ కే. రూబేన్, ప్రణయ్ కుమార్, ఈడెన్ ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు కే ప్రసాద్ రాజ్, దామెర సునీల్, కోశాధికారి అనిల్, రవీందర్, శ్రీ వాస్తవ్, యోనా పాల్గొన్నారు.

## హనుమాన్ నూతన మందిర నిర్మాణ ప్రతుల విడుదల



**బాన్సువాడ డిసెంబర్ 29 ప్రభాతవార్త**

హనుమాన్ నూతన మందిర నిర్మాణ పతులను గురువారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఆవిష్కరించారు. బాన్సువాడ పట్టణ శివారు గాయత్రి ఆశ్రమంలో అమ్మవారిని దర్శించుకుని డబుల్ బెడ్ రూమ్(1000) గృహ సముదాయంలో నిర్మించనున్న హన్మన్ మందిరం నమూనా ప్రతులను శ్రీ దండి స్వామీజీతో కలిసి ఆవిష్కరించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో హన్మన్ మందిరం ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గీత పారాయణ కార్యక్రమానికి కార్పెట్ల వితరణ



**బాల్కొండ, ప్రభాతవార్త**

బాల్కొండ మండల కేంద్రం లోని శ్రీనిమిషాంబ దేవి ఆలయంలో గత తొమ్మిది నెలలుగా నిరంతరముగా జరుగుతున్న సామూహిక భగవద్గీత పారాయణ కార్యక్రమానికి రెండు కార్పెట్స్ బహూకరించి నట్లు గీతా ప్వారాయ వ్యవస్థాపకులు బి.రవికిరణ్ తెలిపారు. బాల్కొండలో జరుగుతున్న శ్రీ మద్భగవత్ గీత పారాయణం నిర్వహణ పట్ల మంత్రముగ్ధులైన బ్రహ్మరౌతు గంగాధర్ భార్య శకుంతల తమ మనవడు పుట్టినరోజు సందర్భంగా భుద వారం రాత్రి నిజామాబాద్ భక్తులు కూర్చోవడానికి రెండు నూతన కార్పెట్లను వితరణ చేశారు. ఇట్టి కార్పెట్లను జనవరి 2వ తేదీ సోమవారం ముక్కోటి ఏకాదశమి సందర్భంగా గీత పారాయణ కార్యక్రమం నుండి వినియోగించడం జరుగుతుంది ఈ సందర్భంగా బి.గంగాధర్ వారి కుటుంబ సభ్యులకు ఆ కృష్ణ భగవానుని మరియు నిమిషాంబ దేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను.

## ఎస్జిటీలకు న్యాయం చేయాలి



**బిచ్కుంద, ప్రభాతవార్త**

బిచ్కుంద మండల కేంద్రంలో ఎస్జిటీ ఉపాధ్యాయులు సమావేశమై పండిత పిఈటి పోస్టుల అప్ గ్రేడేషన్ విషయంలో ఎస్జిటి ఉపాధ్యాయులు తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు రచ్చ శివకాంత్ మాట్లాడుతూ పండితు పోస్టుల అప్ గ్రేడ్ విషయం లో ప్రభుత్వ తీరు సరికాదని, ఈ విషయమై ఎస్జీటీ ఉపాధ్యాయులు హైకోర్టులో 2017 లో పిటిషన్ దాఖలు చేయడం జరిగిందని, ప్రభుత్వం మళ్లీ జీ ఒ 110 తెచ్చి ఎస్జిటీ లకు అన్యాయం చేస్తోందని వేల సంఖ్యలో ఉన్న ఎస్జిటీ ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ విషయంలో వెంటనే చొరవ తీసుకొని అందరికీ సమన్యాయం జరిగేలా పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్జిటీ ఉపాధ్యాయులు శేఖ్ ఖయ్యూమ్, అనిల్, అశోక్ సంగమేశ్వర్, సంజయ్, వెంకట రమణ, అనిత, శోభ, సత్య నారాయణ, హన్మంత రావు, సుధాకర్, విజయ లక్ష్మి, పవన్ పాల్గొన్నారు.

# విడిసి సభ్యులపై చర్యలు తీసుకోవాలి

### తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం

### ఉమ్మడి నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ డివిజన్లో ని నందిపేట మండలం షాపూర్ గ్రామంలో వీడిసి సభ్యుల దుశ్చర్యపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంగం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు అబ్బ గోని అశోక్ గౌడ్, ఆర్మూర్ మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోజూరు మహిపాల్, సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీరామ్ గౌడ్ అన్నారు. ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయంలో గురువారం ఇన్చార్జి సూపరెంట్ ప్రవీణ్ కు వినతి పత్రాన్ని అందించారు. అబ్బ గోని అశోక్ గౌడ్ మాట్లాడుతూ షాపూర్ గ్రామంలో 80 మంది మున్నూరు కాపు కుటుంబాలను గ్రామ అభివృద్ధి కమిటీ వారు బహిష్కరించడం హేయమైన చర్య అన్నారు. చట్టాన్ని చేతిలో తీసుకొని విచ్చలవిడిగా వ్యవహరిస్తున్న వీడీసీలపై చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. చట్టాన్ని ఉల్లంఘించి వ్యవహరిస్తున్న విడిసి వ్యవస్థను రద్దు చేయాలని కోరారు. లేనట్లయితే జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. వీడీసీ సభ్యులు చట్టాన్ని చేతిలో తీసుకోవడమే దీన్ని పూర్తిగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వ్యతిరేకిస్తుందనీ దీనికి పూర్తిగా ప్రభుత్వ%శీ% పూర్తిగా బాధ్యతని వహించాలని అంతేకాకుండా వీడిసి సభ్యులు ఎవరైతే మున్నూరు కాపు 80 కుటుంబాలను బహిష్కరణకు గురి చేసిన వారిని తక్షణ తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఖండించారు. మరియు బీసీ కులస్తుల లోని అనేక ప్రాంతాలలో విడిసి సభ్యుల నుంచి జరుగుతున్నటువంటి దాడులను తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఖండిస్తుందని మిగతా కులాలు కూడా యాదవ, ముదిరాజ్, గౌడ ,పద్మశాలి, ఈ యొక్క కులాలను కూడా కుల బహిష్కరణ చేసిన సందర్భాలు అనేకంగా ఉన్నాయని మొన్ననే ఈ మధ్యన జక్రం పల్లి మండలంలో కూడా గౌడ కులస్తులను బహిష్కరించడం జరిగిందని అంతేకాకుండా వడ్డెర కులస్తులను కూడా బహిష్కరించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ దీనికి వీడిసిలకు ప్రత్యేక చట్టం ఏమీ లేదని ఇంకా రాచరిక పరిపాలన జరుగుతుందని వ్యవస్థ జరుగుతుందని 1947 సంవత్సరంలో కూడా భారతదేశ స్వతంత్రం రాకముందు ఉన్న పరిస్థితులలో ఇప్పటికి కూడా బీసీలకు సాయంత్రం రాలేదని ఈ సందర్భంగా వారు తీవ్ర విమర్శ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మండల ప్రధాన కార్యదర్శి అర్జున్, మండల కార్యదర్శి రాజేందర్, యువజన విభాగం మండల అధ్యక్షుడు దినేష్, విద్యార్థి సంఘం అధ్యక్షుడు రాంపూర్ శ్రావణ్, వినోద్ పాల్గొన్నారు.



## హరితహారం మెక్కలను కాపాడాలి



**ప్రభాతవార్త, ఇందల్వాయి**

ఇందల్వాయి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం నిజామాబాద్ జిల్లా డ్వామా పిడి చందర్ నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం డ్వామా పీడి చందర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణకు హరితహారంలో భాగంగా నాటిన మొక్కలను జాగ్రత్తగా కాపాడి వాటికి నీరు పోసి పాదులు తీయాలని సూచించారు, వచ్చే నెలలో సీఎం కేసీఆర్ వస్తుం డడంతో అందరూ అలర్ట్‌గా ఉండి అన్ని గ్రామాలలో ఏవెన్యూ ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనం, హరితవనాలు, పనులలో నాటిన మొక్కలను జాగ్రత్తగా కాపాడి సంరక్షించాలని సూచించారు.ఈ కార్య క్రమంలో ఎంపీడీవో రాములు నాయక్, ఎంపీఓ, ఏపీఓ రాము, ఈసీ సుప్రజా, టిఏ మోతీరాం, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు కళ్యాణి, పద్మ,ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## పనులను పరిశీలించిన కొనపూర్ సర్పంచ్

**బాన్సువాడ డిసెంబర్ 29 ప్రభాతవార్త**

పనులను గురువారం పరిశీలించిన కోనాపూర్ గ్రామ సర్పంచ్ వెంకటరమణ. కోనాపూర్ గ్రామములో డ్రైనేజీ లను శుభ్రపరచడం, గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న డ్రైన్ పనులను లను పరిశీలించడం జరిగింది. గ్రామం సుందరి కర్ణలో భాగంగా వీధులను శుభపరచడం పరిసరాల పరిశుభ్రత పాటించాలని హాయ్ కాలనీ ప్రజలకు సర్పంచ్ సూచించారు. పనులను పరిశీలించిన వారిలో ఎంపీటీసీ జెట్టి హన్మంతరావు, గ్రామ ఉప సర్పంచ్, సెక్రెటరీ భరత్, వార్డు సభ్యులు జీ. సాయిలు, %ఎష్ట%. అంజగౌడ్, రాములు.సాయిలు మరియు. భూషణం. రమగౌడ్ సాయిరాం, సంతోష్ గౌడ్, జీ. కృష్ణా, పాల్గొన్నారు.



## ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్

**ప్రభాతవార్త - నిజామాబాద్ కలెక్టరేట్**

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ సి.నారాయణరెడ్డి గురువారం పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇటీవల చేపట్టిన మరమ్మతు పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. 2023 లో జరిగే ఎన్నికల కోసం కొత్తగా ఈ.వీ. ఎంలు జిల్లాకు రానున్నందున, వాటిని పక్కాగా భద్రపర్చేందుకు అవసరమైన జాగ్రత్తలు చేపడుతూ, గోడౌన్ లో అన్ని పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించిన కలెక్టర్, అవి నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామాగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా గోడౌన్ లోనే పూర్తి స్థాయిలో సదుపాయాలు కలిగి ఉన్న గదుల్లో భద్రపర్చాలని, విద్యుత్ సంబంధిత పనులను పక్కాగా జరిపించాలని షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలకు ఆస్కారం ఉండరాదని హితవు పలికారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, అగ్నిమాపక శాఖ అధికారి నర్సింగ్ రావు, పంచాయతీ రాజ్ ఈ.ఈ శంకర్ రాథోడ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.



## అద్దెకు ఉంటున్న వ్యక్తులు ఓనర్‌పై దాడి

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

తోట నాగన్న బాల్కొండ గ్రామంలో నివసిస్తున్నారు, ఇంట్లో కలిగ ఉన్న షెటర్ ను గత 9నెలలక్రితం దివాన్ హరీష్ , దివాన్ వెంకటేష్ కు కిరాయి ఇచ్చాను. అతను తన వృత్తికి సంబంధినచిన వస్తువులను నేను ఇచ్చిన షెటర్‌లో పెట్టుకున్నాడు,గత 6నెలల నుండి షెటర్ కిరాయి ఇవ్వలేదు,అతని వృత్తిలో ఏదైనా ఇబ్బంది ఉందనుకొని నేను ఒత్తిడి పెట్టకుండా వేచి చూసాను, గురువారం రోజు బయటికి వెళున్న సమయంలో దివాన్ హరీష్ నివాసం మెయిన్ రోడ్ అయినందున దివాన్ హరీష్ నాన్న దివాన్ వెంకటేష్ కనిపించాడు,నేను రెంట్ గురించి గుర్తు చేశాను ఒకసారి దివాన్ వెంకటేష్ నాకు పరిచయం ఉన్నందున నన్ను ఇంట్లోకి ఆహ్వానించాడు,ఇంట్లోకి వెళ్లి దివాన్ వెంకటేష్ తో మాట్లాడుతున్న సమయంలో పక్కన ఉన్న ఇనుప రాడ్ తో నా తల పైన దివాన్ హరీష్ కొట్టాడు,నేను తగిలిన గాయాలతో పోలీస్ స్టేషన్ వెళ్ళాను,అక్కడ ఉన్న సిబ్బంది గాయాలతో ఉన్న నన్ను చూసి హుటాహుటీనా హాస్పిటల్ తుసుకెళ్లారు తోట నాగన్న కు తగు న్యాయం చేసి నిందుతుండి పైన చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## ఎస్.ఐ, పోలిస్ కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్ష కోసం ఉచిత కోచింగ్

**ప్రభాతవార్త - నిజామాబాద్**

బీ.సి స్టడీ సర్కిల్ నిజామాబాద్ ఆద్వర్యంలో ఎస్.ఐ మరియు పోలిస్ కానిస్టేబుల్ ఈవెంట్స్‌లో ఉత్తిర్ణులైన నిజామాబాద్ మరియు కామారెడ్డి జిల్లాలకు చెందిన అభ్యర్తులకు మెయిన్స్ పరీక్ష కోసం ఉచిత కోచింగ్ అందిస్తామని డైరెక్టర్ వెంకన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున అర్హులైన అభ్యర్తులు వారి యొక్క దరఖాస్తులను 03-01-2023 వ తేది లోపు సుభాష్ నగర్ లోని నిర్మల హృదయా కాలేజీ కి ఎదురుగా, ఓల్డ్ %దీూచీూ% బిల్డింగ్ రెండవ అంతస్తు లో గల బీసి స్టడీ సర్కిల్ , నిజామాబాద్ కు సర్టిఫికెట్స్ తో వచ్చి నేరుగా అందజేయగలరని, ఈవెంట్స్ మెరిట్ మరియు రిజర్వేషన్ ఆధారంగా 100 మంది అభ్యర్తుల ఎంపిక జరుగుతుంది అని డైరెక్టర్ సి.హెచ్.వెంకన్న తెలిపారు. ఇతర వివరాలకు పోన్.నం. 08462-241055 ను ఆఫీస్ వేళలలో సంప్రదించగలరని తెలియజేశారు.

## ఆదర్శనీయుడు రాజశేఖరుడు

**ప్రభాతవార్త – నిజామాబాద్**



ఒకవైపు విధినిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూనే, మరోవైపు స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికి అదర్శంగా నిలుస్తున్నాడు విద్యుత్ శాఖ అధికారి తోట రాజశేఖర్. గురువారం రెడ్ క్రాస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడైన తోట రాజ శేఖర్ జన్మదినం సందర్భంగా తనవంతుగా 76వ సారి స్వచ్ఛంద రక్తదానం చేయడం తో పాటు మరో 20 మంది యువకులలో స్ఫూర్తిని నింపి వారితో కూడా రక్తదానం చేయించించడం అయన సేవా నిరతిని తెలియజేస్తోంది. నేటి యువత పుట్టినరోజులకు మరియు ఏదైనా సందర్భం చూసుకొని రక్తదానం చెయ్యాలని ఈ సందర్బంగా ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ కోశాధికారి కరిపే రవీందర్, సహా కార్యదర్శి పోచయ్య, ఈ.సి సభ్యుడు సూర్య నారా యణ, ఎం.సి మరియు ఐ.ఎం.ఏ అధ్యక్షుడు డా.నీలి రాంచందర్ నిజామాబాదు డివిజన్ చైర్మన్ డా.శ్రీశైలం, వైస్ చైర్మన్ మురళి కృష్ణ ,ఏ.డి.ఈ వీరేశం అలాగే ఏ.ఈలు సుమిత, నాయని కృష్ణ, పండరినాథ్, ఎస్.టీ.యూ అధ్యక్ష కార్యదర్శులు శ్రీకాంత్ ధర్మేందర్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ



**బిచ్కుంద ప్రభాతవార్త**

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని గుండె నెమలి గ్రామంలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి జుక్కల్ శాసనసభ్యులు హనుమంత్ షిండే గురువారం ఉదయం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు స్థానిక సర్పంచ్ రాణి కృష్ణారెడ్డి, ఎంపీపీ అశోక్ పటేల్, మండల విద్యాధికారి రాములు మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షులు రాజు శ్రీహరి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు సిద్ధిరాం పటేల్, భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు వెంకటరావు దేశాయి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బసవరాజు పటేల్ స్వామి, పుల్కల్ సొసైటీ చైర్మన్ రామిరెడ్డి తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్ అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన ఎంపిపి



**బాన్సువాడ రురల్ డిసెంబర్ 29 ప్రభాతావార్త.**

బాన్సువాడ మండలం బోర్లం తాండా, జక్కల్ దాని తాండా, కొయ్యగుట్ట గ్రామాల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రథమీక పాఠశాల లను ఆకస్మికంగా తనిఖీ చేసిన బాన్సువాడ ఎంపిపి శ్రీమతి దొడ్ల నీరజా వెంకట్ రామ్ రెడ్డి. అదేవిధంగా జాక్కల్ దాని తాండా లో గల కంపోస్ట్ షెడ్డు ను కూడా ఆ గ్రామ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఆయా గ్రామ సర్పంచ్లు, ఎంపిటిసి లు, నాయకులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం మిస్సింగ్ కేసు నమోదు

**బిక్కనూర్, ప్రభాతవార్త:**




మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన రామాగల్ల అఖిల(19) అనే యువతీ బుధవారం ఇంటి నుండి వెళ్లి తిరిగి రాకపోవడంతో చుట్టు పక్కల, బంధువుల ఇళ్లలో ఎంత వెతికినా ఆచూకీ లభించక పోవడంతో గురువారం యువతీ తండ్రి రామగుల్ల స్వామి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆనంద్ గౌడ్ తెలిపారు.

## అదనపు పీపీని సన్మానించిన బోధన్ బార్ అసోసియేషన్ ప్రతినిధులు

**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**

నూతనంగా నియమింపబడ్డ అదనపు పబ్లిక్ ప్రాసికూటర్ సమ్మయ్య ను బోధన్ బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. గురువారం పట్టణంలోని కోర్టు సముదాయ భవనం ఆవరణలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగారెడ్డి, న్యాయవాదులు శంకర్, ఈశ్వర్, శ్రీనివాస్ తదితరులు అదనపు పీపీ సమ్మయ్య కు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు.



## చెరువులో రొయ్యలను విడుదల చేసిన ఎంపీపీ

**బాన్సువాడ డిసెంబర్ 29 ప్రభాతవార్త**



బాన్సువాడ మండలం బోర్లం గ్రామ చెరువులో ఉచిత రొయ్య పిల్లల గురువారం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బాన్సువాడ ఎంపిపి శ్రీమతి దొడ్ల నీరజా వెంకట్ రామ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వారితో పాటు బాన్సువాడ మార్కెట్ కమిటీ చైర్మన్ నేర్రే నర్సింలు, స్థానిక నాయకులు శ్రీనివాస్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, కామారెడ్డి జిల్లా ఫిషరీస్ అధికారి వెంకటేశ్వర రా, సంభందిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గంగాపుత్ర సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంలో బాన్సువాడ ఎంపిపి మాట్లాడుతూ.. దేశంలో మరే ఇతర రాష్ట్రాలలో లేని విధంగా మత్స్యకారుల ఆర్ధికాభివృద్ధి కోసం మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమము చేపట్టిందని తెలిపారు. మన ప్రియతమ మహానేత తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గౌ" శ్రీ" పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బాన్సువాడ మండలం పరిధిలో పెంపకంకు అణకువగా ఉన్న అన్ని గ్రామ చెరువులలో ఇదివరకే చేపిపిల్లాలను పంపిణీ చేశామని, వాటి పెరుగుదల పూర్తి స్థాయిలో జరగడానికి సుమారు సంవత్సరం సమయం పడుతుందని, ఈ సమయంలో వారికి చేయూత నివ్వడం కోసం రొయ్యల పెంపకం గురించి వారికి వివరించి రొయ్య పిల్లల పంపిణీ చేస్తుందని తెలిపారు. రొయ్య పిల్లలు 6 నెలల కాలంలోనే పెరిగి మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికి దోహద పడతాయని తెలిపారు. ఇంత గొప్ప అవకాశం మత్స్యకారులకు కల్పించినందుకు వారందరి తరపున ముఖ్యమంత్రి, సభాపతి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు అభినందన

**సిరికొండ, ప్రభాతవార్త**



శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు నిర్వహించిన తెలంగాణ బిగ్గెస్ట్ ఒలింపియాడ్స్ 2022 మరియు రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థులను ఆర్టీసీ చైర్మన్,రురల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మరియు జిల్లా ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షులు,ధర్పల్లి జడ్పిటిసి బాజిరెడ్డి జగన్ లు గురువారం రోజున జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో చదువుతూ, రాష్ట్ర స్థాయి ఒలింపియాడ్ మరియు సాఫ్ట్ బాల్ క్రీడల్లో రాణించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు, చిన్నప్పటి నుండే వివిధ పోటీ పరీక్షలను రాయాలని,క్రీడల్లో పాల్గొని ప్రతిభ నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలన్నారు. ఎస్ ఆర్ ఎఫ్ లో ర్యాంకులు సాధించిన జి. దీక్షిత్, యం. హర్షవర్ధన్ రాష్ట్ర స్థాయి వి. సంజన, కె రోహిత్ రెడ్డి లను మరియు రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ లో ప్రతిభ కనబరిచిన యస్. సిద్ధార్థ, యం. శ్రీనిత్, డి. ప్రదీప్, బి. వర్షిత్, ముజిబుల్ నవాజ్ లకు ప్రత్యేక జ్ఞాపికలను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.నర్సయ్య, జి. గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మౌనికను ఘనంగా సన్మానించిన టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా బృందం

**– తెలంగాణ కీర్తిని భారతదేశానికి చాటి చెప్పిందన్న మౌనిక**

**– టిఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నరాల వెంకటరెడ్డి**

**కామారెడ్డి ప్రభాతవార్త, డిసెంబర్ 29**




ఢిల్లీ పార్లమెంట్ హాల్లో జరిగిన యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో ప్రసంగించిన జిల్లా విద్యార్థిని కేతావత్ మౌనికను టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా బృందం ఘనంగా సన్మానించరు. గురువారం టిఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నరాల వెంకటరెడ్డి అధ్యక్షతన కామారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేష్ దోత్రే ముఖ్యఅతిథిగా హాజరై ఇటీవల ఢిల్లీ పార్లమెంట్ హాల్లో జరిగిన యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో ప్రసంగించిన జిల్లా విద్యార్థిని కేతావత్ మౌనికను ఘనంగా సన్మానించరు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కార్యదర్శి బి సాయిలు మాట్లాడుతూ కుమారి మౌనిక యొక్క ప్రసంగం ద్వారా తెలంగాణ కీర్తి భారతదేశానికి చాటి చెప్పిందని, మునుముందు పార్లమెంట్లో ప్రసంగించిన విధంగా ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించడానికి అవకాశం రావాలని మనస్ఫూర్తిగా కోరారు. అనంతరం జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ. కుమారి మౌనిక ప్రసంగం ద్వారా చాలామంది ఆడపడుచులు, విద్యార్థినిలు స్ఫూర్తి చెందారని, కుమారి మౌనిక కామారెడ్డి జిల్లాకు చెందిన విద్యార్థి అవడం అందరికీ గర్వకారణమన్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ కుమారి మౌనిక పార్లమెంట్ భవనంలో ప్రసంగించడం చాలా సంతోషానికి గురి చేసిందని, ఇందుకు ప్రోత్సహించిన వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. కుమారి మౌనిక మునుముందు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా ఉపాధ్యక్షులు ఎం చక్రధర్, ఎం సి పోచయ్య, సుజాత. సంయుక్త కార్యదర్శులు గణేష్, రాజ్యలక్ష్మి. ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్. ఈసీ మెంబర్లు సాయినాథ్, శ్రీకాంత్.. కామారెడ్డి రూరల్ యూనిట్ అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి.కామారెడ్డి అర్బన్ యూనిట్ అధ్యక్షులు వెంకటేశం, సెక్రటరీ కే శివకుమార్, కోశాధికారి సృజన్, ఉపాధ్యక్షులు ఏం కిషన్. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయపు ఉద్యోగులు పాల్గొన్నారు.

## సాటాపూర్ ఎక్స్ రోడ్‌లో ధర్నా, రాస్తారోకో

**ఎడపల్లి, ప్రభాతవార్త**



ద్విచక్ర వాహనాల, వ్యాపారుల దుకాణలను తాళాలు పగలగొట్టి దొంగలు చోరీలకు పాల్పడుతున్నారు గత మంగళవారం వారంలో సంతలో సెల్ఫోన్లతో పాటు నగదును సైతం గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లారు. ఆ ఘటన మరువక ముందే ఎడపల్లి నుండి నిజామాబాద్ వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా ఎడపల్లిలో చోరీలు జోరుగా జరుగుతున్నాయి. సైకిల్ మోటార్ కలిగిన ఇంటి యజమానులు తమ వాకిట్లో పెట్టుకుని ఉంటే కొందరు గుర్తుతెలియని వ్యక్తులు నిఘా పెట్టి మోటార్ సైకిల్ ను ఎత్తుకెళుతున్నట్లు సమాచారం తోపాటు సైకిళ్ని కూడా దొంగలు ఎత్తుకెళ్లారని గ్రామస్తుల సమాచారం. ఇది ఇలా ఉండగా గురువారం తెల్లవారుజామున ఎడపల్లి మండల కేంద్రంలోని మంగల్పాడ్ చౌరస్తా వద్దగల ఓ కే జి వి మెకానిక్ షాప్ నుండి షటిల్ పగలగొట్టి అందులో ఉన్నటువంటి విలువైన ఇనుపరాధను గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లినట్లు యాజమని పోలీసులకు తెలియజేశారు ఘటన స్థలానికి ఎడపల్లి ఎస్సై పాండే సిబ్బంది ఊట ఊడిన చేరుకున్నారు అలాగే మండలంలోని సాధపూర్ గేటు వద్ద గల పాషా అనే చిరు వ్యాపారి పాన్కోక యజమాని పాన్కొకను పగలగొట్టి అందులో ఉన్న విలువైన వస్తువులను గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు వేరువేరుగా జరిగిన దొంగతనాల కేసు విషయంలో బోధన్ రూరల్ సిఐ శ్రీనివాస్ రాజు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. దొంగలు ఎంతటి వారైనా వాళ్లను గుర్తించి పట్టుకునేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తుందని ఆయన స్థానిక యువకులకు హామీ ఇచ్చారు. రోజువారీగా ఎడపల్లి పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నప్పటికీ ఇలాంటి చోరీలు జరగడం కొంచెం బాధాకర విషయం అని ఆయన అన్నారు ఏది ఏమైనప్పటికీ దొంగలను పట్టుకుంటామని వారిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ విషయమై మండల కేంద్రంలోని మంగల్పాటి చౌరస్తా వద్ద యువకులు ఎత్తున రాస్తారోకో చేశారు.

## మధ్యాహ్న భోజన నిర్వాణకు ముందుకు వచ్చిన మహిళ సభ్యులు

**రెంజల్ ప్రభాతవార్త డిసెంబర్ 29 :**

రెంజల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనన్ని అందించేందుకై, మహిళా సంఘం సభ్యురాలు ముందుకు రావడంతో, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందనున్నది. గురువారం మహిళా సమైక్య భవనంలో రెంజల్ గ్రామ మహిళా సమైక్య సభ్యులతో సమావేశాన్ని తాసిల్దార్ రామచందర్ నిర్వహించారు. గ్రామ మహిళా సమైక్య నుండి ఇద్దరు మహిళా సభ్యురాలు ముందుకు రావడంతో, విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం అందించేందుకు అంగీకరించడంతో వారికి, మండల, గ్రామ మహిళా సమైక్య సభ్యురాలు తీర్మానం చేయడం జరిగిందని తాసిల్దార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ రమేష్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు, ఐకెపి ఎపిఎం చిన్నయ్య, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, సీసీలు, మహిళా సమైక్య సభ్యురాలు తదితరులు ఉన్నారు.



## పంట రుణాలపై అవగాహన సదస్సు




**గాంధారి, ప్రభాతవార్త**

గురువారం గాంధారి మండల కేంద్రంలోని రైతు వేదిక నందు పంట రుణాలకు సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో కొత్త పంట రుణాల గురించి, పంట రుణాల రెన్యువల్ గురించి కిసాన్ క్రెడిట్ కార్డ్ గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు సమితి కోఆర్డినేటర్ మనోహరావ్, ఎంపీటీసీ లు తూర్పు రాజులు, పత్తి శ్రీనివాస్, ఏవో అనిల్,వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ రవి, ఎన్.డి.సి.సి.బి మేనేజర్ కాళిదాస్, టి.జి.బి మేనేజర్ వేణు ప్రసాద్, కోటక్ బ్యాంక్ మేనేజర్ వంశీ, ఏఈవో లు నిఖిత, కరుణేశ్వర్, దీక్షిత్, సూర్య ప్రకాష్, రాజశేఖర్, మత్స్యశాఖ అధికారి సురేష్ గౌడ్, మరియు రైతులు పాల్గొన్నారు.

## ఉజ్జయిని జ్యోతిర్లింగాలను దర్శించుకున్న ఎమ్మెల్సీ వీజీ గౌడ్



**నిజామాబాద్, ప్రభాతవార్త**

జిల్లా గౌడ సంఘ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ వీజీ గౌడ్ కుల సభ్యులను మధ్యప్రదేశ్ లోని ఉజ్జయిని ఓంకారేశ్వర మహాకాళేశ్వర జ్యోతిర్లింగాల దర్శనం మరియు ఉజ్జయిని మాత శక్తి పీఠం చూసే భాగ్యాన్ని కల్పించినారు. అంతేకాకుండా డోలారి బాబా ఆశ్రమాన్ని సందర్శించి ఆ తర్వాత సందర్శన చేసినారు . ఈ యాత్రలో పాల్గొన్నవారు ఎమ్మెల్సీ విజీ గౌడ్, వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా చైర్మన్ హనుమ గౌడ్, గౌడ సంఘ జిల్లా నాయకులు డాక్టర్ నరస గౌడ్, చెరకు లక్ష్మణ్ గౌడ్, గడుకోల్ రాజా గౌడ్, సుమన్ సామ్ సుందర్ గౌడ్, గోవింద్‌పెట్ గంగాధర్ గౌడ్, మధుసూదన్ గౌడ్, కలిగోట శ్రీనివాస్ గౌడ్ జిల్లా గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## కవితల పోటీల్లో అభినందన పత్రం అందుకున్న ఉమాశేషారావు

**కామారెడ్డి ప్రభాతవార్త, డిసెంబర్ 29**



దేశభక్తి సాహిత్య ఈ పత్రిక నిర్వహించిన కవిత పోటీలో పాల్గొని అభినందన పత్రాన్ని అందుకున్న ఉమా శేషారావు వైద్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తి సాహిత్య ఈ పత్రిక మంచిర్యాల జనవరి..మార్చ్ 2023 ఈ పత్రిక కొరకు నిర్వహించిన కవిత పోటీల్లో పాల్గోని స్వాతంత్ర్య సంగ్రా మ సింహం బాల గంగాధర్ తిలక్ పై సంఘము ఆహ్వానం మేరకు కామారెడ్డి మున్సిపాలిటీ 11 వ వార్డ్ లింగాపూర్ కు చెందిన తనకు హృదయపూర్వకంగా అభినందిస్తూ ఈ పత్రంన్ని అధ్యక్షుడు ప్రొఫెసర్ సూదిరెడ్డి.నరేందర్ రెడ్డి అందించినట్లు తెలిపారు.

## పిఆర్టియు 2023 క్యాలెండర్ ఆవిష్కరణ



**కామారెడ్డి ప్రభాతవార్త, డిసెంబర్ 29**

కామారెడ్డి జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ శోభ రాజు చేతుల మీదుగా పిఆర్టియు 2023 నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించరు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాజు , జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వాహణాధికారి సాయ గౌడ్, ఉపముఖ్య కార్య నిర్వహణ అధికారి శ్రీమతి రత్నా రాణి , పిఆర్టియు జిల్లా అధ్యక్షులు శ్రీ దామోదర్ రెడ్డి, పిఆర్టియూ జిల్లా కార్యదర్శి శ్రీ కుశల్, వివిధ మండలాలు పిఆర్టియు మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆర్మూర్ అర్బన్ పార్కును సందర్శించిన అదనపు కలెక్టర్

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయం వద్ద గురువారం రోజు అదనపు కలెక్టర్ చిత్ర ఆర్మూర్ పట్టణము లో పర్యటిచిడం జరింగింది . అనంతరం ఆర్మూర్ అర్బన్ పార్క్ ను సందర్శించి పనులు జరుగుతున్న విషయాన్ని ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ పండిత్ వినీత పవన్ ని అదే విధంగా మున్సిపల్ కార్యక్రమంలో అధికారులతో జరుగుంతున్న పనుల గురించి తెలుసుకోవడం జరిగింది. ఆర్మూర్ మున్సిపల్ చైర్మన్ పండిత్ వినీత పవన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్నటువంటి పనుల గురించి జాయింట్ కలెక్టర్ చిత్ర కు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినితపవన్, మున్సిపల్ అధికారులు హాజరు కావడం జరిగింది.



# స్పెల్ విజార్డ్ పిటీషన్ స్టోరీ విభాగాలలో పోటీ



**గాంధారి, ప్రభాతవార్త**

గురువారం గాంధారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గాంధారిలో ఈఎల్‌టిపిఏ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్ విజార్డ్ పిటీషన్ స్టోరీ విభాగాలలో పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగా వెంకటేశ్వర్ గౌడ్, పండిత్, సిహెచ్ మల్లేష్ ,షేక్ మన్సూర్, మరియు పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి మహా పూజలు

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ పట్టణంలో పెర్కిట్ ,కొటార్మూర్, మామిడిపల్లి పరిసర ప్రాంతాలకు శ్రీ రమా సత్యనారాయణ స్వామి ఆలయం విశాఖ నగర్ కోటార్మూర్ లో జరిగేటటువంటి తేదీ 2/1/2023 సోమవారం రోజున వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం ఉంటుంది. కాబట్టి ఉదయం5.30 నిమిషములకు స్వామి వారి యొక్క దర్శన భాగ్యం ఉంటుంది .కాబట్టి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి యొక్క తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని విశాఖ నగర్ ఆలయ కమిటీ తరపున కోరుచున్నాము అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు.

# మెడిసిస్ హెల్త్ కేర్ డయాగ్నస్టిక్స్ ఆధ్వర్యంలో మాదరి స్వామికి సన్మానం



**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ పట్టణంలో మెడిసిస్ హెల్త్ కేర్ డయాగ్నస్టిక్స్ ఆధ్వర్యంలో స్వామి బాయ్ బ్లడ్ ఫౌండేషన్ మాదరి స్వామి కి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలు మాట్లాడుతూ స్వామి బాయ్ బ్లడ్ ఫౌండేషన్ ద్వారా అనేకులకు రక్తం అందేలా చూస్తున్న మాదరి స్వామిని ఈ సందర్భంగా అభినందించారు. అనంతరం మాదరి స్వామి మెడిసిస్ హెల్త్ కేర్ డయాగ్నస్టిక్స్ ఓపెనింగ్ సందర్భంగా బాలుకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి



**రెంజల్ ప్రభాతవార్త డిసెంబర్ 29**

రెంజల్ మండల కేంద్రంలో ఈనెల 23వ తేదీన దొంగల దాడిలో వృద్ధ దంపతులపై దాడికి పాల్పడిన సంఘటనలో గాయపడిన జల్ల శకుంతల(68) చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందింది. గుర్తుతెలియని దుండగలు జల్ల చిన్న నాగన్న, శకుంతల వృద్ధ దంపతులపై కర్రలతో దాడి చేసి, వారి వద్ద ఉన్న బంగారాన్ని దొంగతనం చేసి, హత్యయత్నానికి పూనుకున్నారు. సమాచారం రావడంతో పోలీసులు హుట హుటిన సంఘటన స్థలానికి చేరుకొని క్షేత్రగాతులను, జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వృద్ధ దంపతులైనటువంటి నాగన్న నిజాంబాద్ లో చికిత్స నిర్వహించగా, భార్య శకుంతల పరిస్థితి విషమంగా మారడంతో సిపి నాగరాజు ఆదేశాల మేరకు హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రికి ఎస్ ఎస్ సాయన్న తరలించి చికిత్సను అందించారు. పరిస్థితి పూర్తిగా సహకరించకపోవడంతో నిజాంబాద్ కు తరలించగా గురువారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఆర్మూర్ మండలం ఖానాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి ఆదేశాల మేరకు 26వేల చెక్కును వన్నెల నడిపి గంగారంకు గ్రామ సర్పంచ్ సింగిడి మోహన్ రెడ్డి సీఎం రిలీఫ్ చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కష్టంలో ఉన్నవారికి ఆదుకుంటున్న సీఎం కష్టాలపాలిత దేవుడని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ అధ్యక్షుడు నరేందర్, గ్రామ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ పోచారానికి సన్మానం

**చందూర్ ప్రభాత వార్త:**

చందూర్ మండల కేంద్రంలో మైనార్టీ సోదరులకు షాదీఖానా మంజూరు చేసినందుకు మరియు గతంలో స్మశాన వాటికకు సీసీ రోడ్డు, కాంపౌండ్ వాల్ తోపాటు వివిధ అనేక అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినందుకు చందూర్ జామా మసీదు కమిటీ ఆధ్వర్యంలో బాన్సువాడలోని తన నివాసములో స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారికి మైనార్టీ సోదరులు ఆదివారం రోజున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో చందూర్ గ్రామ సర్పంచ్ కర్లం సాయరెడ్డి, సొసైటీ చైర్మన్ మద్దూరి మాధవరెడ్డి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ప్యారం అశోక్, జామా మసీద్ అధ్యక్షులు షేక్ అహ్మద్, అర్షద్, అహ్మద్, ముజీబ్, నుశ్రాత్ ఖాన్, అజ్జు, రాజహ్మద్ జమాల్, ఫారూక్, రియాజ్, సిద్ధిక్, అశ్వక్, యూసుఫ్, పాషా, జమాల్, షోయబ్, ముబీన్, షాదుల్లా, గౌస్, మన్నాన్, అహ్మద్, ఆసిఫ్ మాజీద్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# ఇన్ఫినిటీ హోటల్ మేనేజ్మెంట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

**ఆర్మూర్ రూరల్, ప్రభాతవార్త**

ఏఐయస్.యఫ్, ఏ.ఐ.యస్.బి, టివియువి, గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఇన్ఫినిటీ హోటల్ మేనేజ్మెంట్ కళాశాల పై చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ పాలన అధికారి ప్రశాంత్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టివియువి రాష్ట్ర కో ఆర్డినేటర్ రమావత్ లాల్ సింగ్ మాట్లాడుతూ ఇన్ఫినిటీ హోటల్ మేనేజ్మెంట్ కళాశాల లో విద్యార్థుల వద్ద నుంచి అటెండెన్స్ ఫీజు పేరిట ఒక్కోక్క విద్యార్థి నుంచి 5 వేల రూపాయలు వసూలు చేస్తున్నారని, ఆ కళాశాల లో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కూడా కల్పించడం లేదు. అలాగే ఆ కళాశాల లో ఫైర్ అనుమతి , ఫైర్ పరికరాలు లేకుండా తరగతులు 4వ అంతస్తుల భవనంలో తరగతులు నిర్వహించడం జరుగుతుంది, అలాగే షిఫ్టింగ్ అనుమతి లేకుండా అదే భవనంలో ఫ్యాషన్ డిజైనింగ్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటి ప్రాంతంలో ఉన్న కళాశాలలో మెట్రో పాలీటి ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. నిబంధనలకు



విరుద్ధంగా నడుస్తున్న విద్యార్థులను ఫీజుల వేధిస్తున్న కళాశాల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐయస్.యఫ్, జిల్లా కార్యదర్శి రఘురాం,ఏ.ఐ.యస్.బి రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్ రెడ్డి , గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జైత్రాం రాథోడ్, అజయ్, సందీప్, సుభోద్ పాల్గొన్నారు.

# నిందితులను రిమాండ్‌కు తరలింపు

**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**

రెంజల్ గ్రామానికి చెందిన జడల నాగన్న, శకుంతల వృద్ధ దంపతులపై దాడి చేసిన నిందితులను, బోధన్ శివారు బెల్లాల్ ఇందిరమ్మ కాలనీలో ఒంటరి మహిళను హత్య చేసిన నిందితులను గురువారం రిమాండ్ కు తరలించడం జరిగింది. గురువారం పట్టణంలోని ఏసీపీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివారాలు వెల్లడించారు. రెంజల్ మండలంలో ఈనెల 23న జడల నాగన్న శకుంతల వృద్ధ దంపతుల పై దాడి చేసి నగలు వెతికెళ్లారని మనుమడు వర్ధన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న తరుణంలో ఎస్సై సాయన్నకు ఈ కేసు విషయమై నిందితుల గురించి ఆరా తీసే క్రమంలో అందిన సమాచారం మేరకు షాటాపూర్ వాగు వద్ద నిందితులను ఎస్ఐ సాయన్న అదుపులోకి తీసుకోవడం జరిగిందని అన్నారు. బుధవారం మధ్యాహ్న సమయంలో నిందితులను అరెస్టు చేసి విచారించగా నేరము ఒప్పుకున్నట్లు తెలిపారు. బోధన్ పట్టణంలోని బెల్లాల్ శివారులోని ఇందిరమ్మ కాలనీలో నివసిస్తున్న ఒంటరి మహిళ మృతిపై గ్రామ వీఆర్ఏ సతీష్ ఈనెల 14న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపటదుతున్న క్రమంలో 29న ఉదయం సమయంలో నిందితులు రుద్రూర్ గ్రామానికి చెందిన రవి అలియాస్ రాహుల్, మల్కా గంగామణి లను రుద్రూర్ గ్రామంలో అరెస్టు చేసి బోధన్ పట్టణ ఠానాకు తరలించి



విచారించగా దుబాయ్ కి వెళ్లడానికి డబ్బులు లేకపోవడంతో మృతురాలు ఎర్రోళ్ల పోశవ్వను డబ్బులు అడగగా ఆమె ఇవ్వకపోవడంతో పథకం ప్రకారం డబ్బుల కోసం హత్య చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నారని ఏసిపి కిరణ్ కుమార్ తెలిపారు. నేరం ఒప్పుకున్న నిందితులను మీడియా ఎదుట హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా కేసులను చాకచక్యంగా త్వరి తగతిన చేదించిన పట్టణ రూరల్ సిఐలు ప్రేమ్ కుమార్, శ్రీనివాస్ రాజ్, ఎస్సైలు సందీప్, సాయన్న, నవీన్ గౌడ్, ఏఎస్ఐ బాబురావు, పోలీస్ సిబ్బందిని సీపీ నాగరాజు అభినందించారని, రివార్డులు కూడా అందజేస్తామని తెలిపారని ఏసిపి కిరణ్ కుమార్ తెలిపారు.

# నియోజకవర్గ రైతులది కష్టపడే తత్వం

## స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి

**చందూర్ ప్రభాతవార్త:**

చందూర్ సహకార సంఘం చైర్మన్ మాధవరెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంను స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి గురువారం రోజున ప్రారంభించారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం వ్యాపార నిమిత్తం రైతుల సేవకు అంకితం కావడానికి కార్యాలయాన్ని బ్రహ్మాండంగా నిర్మించారని సొసైటీ చైర్మన్ కు మరియు పాలకవర్గ సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చందూరు గ్రామం రైతులతో కూడిన గ్రామముగా పొగిడారు. చందూరు గ్రామస్తులు అడిగిన వెంటనే బ్యాంకు ఏర్పాటు చేశామని, నూతన మండలాన్ని ఏర్పాటు చేశామన్నారు. బాన్సువాడ నియోజకవర్గంలోని రైతులు కష్టపడే తత్వం ఉందన్నారు. అన్ని నియోజకవర్గంలో కంటే వరి ధాన్యం పండించేది తెలంగాణలోనే బాన్సువాడ నియోజకవర్గమన్నారు. 70 లక్షల 40వేల రైతులు కోటి 53 లక్షల 53 వేల ఎకరాలు 8 సంవత్సరాలలో సాగులోకి వచ్చిందన్నారు. యాసంగి, వానాకాలం కలుపుకొని సుమారుగా 15వేల 500 కోట్లు రైతుబంధు ఇస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినా కష్ట పూరితంగా తెలంగాణకు సహాయం చేయకూడదని కసిగా ఉన్న ఈ రోజు వరకు ఎలాంటి పథకాలు కూడా ఆగలేమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఉద్దేశం రైతులు అప్పులో నుంచి బయటపడాలని స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి రైతు అప్పులతో చనిపోతున్నాడని ఈ అప్పులు రైతులకు లేకుండా చేయాలన్నారు. 24 గంటలు కరెంటు ఇవ్వాలి నీరునివ్వాలి పంటను కొనాలనేదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. కాలేశ్వరం నీరు పుష్కలంగా నిజాంసాగర్లోకి వస్తాయని నీటి కొరత ఉండదన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను, పంటకు కావలసిన విత్తనాలను, రైతులకు సహకార సంస్థలు, బ్యాంకులు, ప్రభుత్వం, అధికారులు పని చేస్తున్నారన్నారు. జాకోర చందూర్ చింతకుంట లిఫ్ట్ పనులు ప్రారంభమయ్యే అన్నారు. నీరు అందని పంటలకు కూడా నీరు నందిస్తామన్నారు. కుల సంఘాలకు గుడులకు నిధులను మంజూరు చేశామన్నారు. గ్రామపంచాయతీకి 30 లక్షలు, సొసైటీ గోడౌన్ కు ఐదు లక్షలు, హెల్త్ సబ్ సెంటర్కు 20 లక్షలు, చందూర్ బస్టాండ్ నుంచి కెనాల్ వరకు మూడు కోట్లతో రెండు వరుసల రోడ్ల నిర్మాణం, చందు కెనాల్ నుంచి జలాల్పూర్ వరకు 11 కోట్ల 20 లక్షలతో రోడ్డు నిర్మాణం చేపడుతున్నామన్నారు. జనరల్ ఫంక్షనాల్లో పెళ్లిళ్ల కొరకు అందుబాటులో ఉండటానికి కిచెన్ షెడ్డును వంట సామాగ్రికి 10 లక్షల రూపాయలు, మండల కాంప్లెక్స్ కొరకు కోటి 30 లక్షలు, షాదీ ఖానాకు 30 లక్షలు, లక్ష్మాపూర్ నుంచి మేడిపల్లి వరకు పి.టి రోడ్డు నిర్మాణానికి 95 లక్షలు కారేగం గ్రామ పంచాయతీ కొరకు 20 లక్షల నిధులను మంజూరు చేస్తున్నామన్నారు. అన్ని అభివృద్ధి పనులకు నిధులను కేటాయిస్తున్నామన్నారు. అనంతరం రెడ్డి ఫంక్షన్ హాల్ లో రెడ్డి సంక్షేమ సంఘం క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్లం సాయా రెడ్డి, ఎంపీపీ లావణ్య, జెడ్పిటిసి అంబర్ సింగ్, మాజీ సర్పంచ్ పోశెట్టి, ఉభయ జిల్లా బ్యాంక్ అధ్యక్షులు పోచారం భాస్కర్ రెడ్డి, వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ మూడు కవిత, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, నియోజకవర్గంలోని మార్కెట్ చైర్మన్ లు, ఆర్డిఓ రాజేశ్వర్, ఎమ్మార్వో వసంత, ఎంపీడీవో నీలావతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గ్రామాల ప్రగతిలో ప్రజలు భాగస్వాములు కావాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**ప్రభాతవార్త, జక్రాన్ పల్లి:**

గ్రామాల అభివృద్ధిలో స్థానిక ప్రజలు భాగస్వాములు కావాలని కలెక్టర్ సి నారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. అప్పుడే పల్లెలు మరింత ప్రగతిని సంతరించుకుని సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తాయని అన్నారు. జక్రాన్ పల్లి మండలం అర్గుల్ గ్రామంలో కీ.శే. జై డి సాయన్న జ్ఞాపకార్థం ఆయన కుమారుడు జై డి రఘుపతి రెడ్డి స్థానిక గ్రామ పంచాయతీకి స్వర్గరథ వాహనం అందజేశారు. ఈ సందర్భంగా అర్గుల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ సి. నారాయణరెడ్డి పాల్గొని, జై డి రఘుపతి రెడ్డిని అభినందించారు. ఇదే స్ఫూర్తితో స్థానికులు గ్రామాల అభివృద్ధిలో పాలుపంచుకోవాలని పల్లె ప్రగతిలో భాగమైన అనుభూతిని ఆస్వాదించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని 530 గ్రామ పంచాయతీల పరిధిలో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తూ వైకుంఠధామాలు ఏర్పాటు చేసిందని, వీటిలో 102 గ్రామాలలో సర్పంచులు ఇతర ప్రజాప్రతినిధులు స్థానికులు తోడ్పాటు అందిస్తూ స్వర్గ రత వాహనాలు సమకూర్చారని, మరో 48 చోట్ల మృతదేహాలను భద్రపరిచేందుకు వీలుగా బాడీ ఫ్రీజర్లు కూడా అందించారని అన్నారు. పచ్చదనం పారిశుద్ధ్యంలో ఆదర్శంగా నిలుస్తున్న అర్గుల్ గ్రామంలో కూడా బాడీ ఫ్రీజర్ అందించేందుకు స్థానికులు ముందుకు వచ్చి దాతృత్వం చాటుకోవాలని కోరారు. ప్రభుత్వ నిధులతో వీటిని ఏర్పాటు చేయడం కష్టమైన పని ఏమీ కానప్పటికీ, ప్రజలను కూడా భాగస్వాములు చేయాలన్నదే ప్రభుత్వ అభిమతమని కలెక్టర్ స్పష్టం చేశారు.




**ఎవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించిన కలెక్టర్**

డిచ్పల్లి నుండి అర్గుల్ వరకు జాతీయ రహదారికి ఇరువైపులా హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలను కలెక్టర్ సి.నారాయణరెడ్డి గురువారం పరిశీలించారు. దారి పొడవునా రెవెన్యూ ప్లాంటేషన్ నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలన జరిపారు. అక్కడక్కడ లోపాలు ఉండడాన్ని గమనించిన కలెక్టర్, వాటిని సరి చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హరితహారం కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని మొక్కల నిర్వహణలో నిర్లక్ష్యం కనబరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట డిపిఓ జయసుధ, ఎంపీడీవో లక్ష్మణ్, డిచ్పల్లి ఎంపీడీవో గోపి, ఎంపీపీ కుంచాల విమల రాజు, వైస్ ఎంపీపీ తిరుపతి రెడ్డి, సర్పంచ్ గొర్త పద్మ, ఉప సర్పంచ్ గొర్త రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సోనియాశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణి

**కామారెడ్డి ప్రభాత వార్త, డిసెంబర్ 29**

సోనియాశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం దుపట్ల పంపిణీ కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిప్యూటీ డిఇఓ బలరా మాట్లాడుతూ పేదలకు సేవ చేయాలనే సంకల్పం రావడం గొప్ప విషయంఅని, మునుమందు మంత్రిని కార్యక్రమాలు నిర్వహించి ప్రజల గుండెల్లో నిలిచిపోవాలన్నారు. ఈ సందర్భంగా సోనియా ఫౌండేషన్ డైరెక్టర్ శంకర్ భలే రావు మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ( రిజిస్ట్రేషన్ నెంబర్ -54/2022) స్థాపించి మొట్టమొదటి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల వద్ద నిర్వహించమన్నరు. మొట్టమొదటి కార్యక్రమం కావడంతో కేక్ కటింగ్ చేయడం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు, ముఖ్య సలహాదారు సోనియా బలేరావ్, కోశాధికారి కరన్ బలేరావ్, ఫౌండేషన్ ఇన్చార్జ్ అర్జున్ బలేరావ్ తదితరులు పాల్గొన్నారు.



# రసా భసాగా బోధన్ మండల సమావేశం



**బోధన్, డిసెంబర్ ప్రభాతవార్త :**

బోధన్ మండల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బుద్దె సావిత్రి రాజేశ్వర్ అధ్యక్షతన గురువారం నిర్వహించిన మండల సర్వ సభ్య సమావేశం రసా భసాగా సాగింది. ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ నిధుల మళ్లింపు పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన తెలిపారు. సాలూర మండల కేంద్రంలోని పి హెచ్ సి ఆసుపత్రిలో ప్రసవాలు చేయకపోవడంపై ఎంపీపీ బుద్దె సావిత్రి వైద్యాధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కోట గంగారెడ్డి, ఎంపిడివో మధుకర్, తహసీల్దార్లు వరప్రసాద్, మమత, సీడీపీవో జానకి, సర్పంచులు, ఎంపీటీసీ లు అధికారులు పాల్గొన్నారు.

# మనదేశ సంస్కృతి సంప్రదాయాలు కాపాడాల్సిన బాధ్యత ఈ తరం యువత పైనే ఉంది

## బీజేవైఎం జిల్లా మీడియా సెల్ కన్వీనర్ కొత్మీర్ కార్ రామకృష్ణ



**కామారెడ్డి ప్రభాతవార్త, డిసెంబర్ 29**

న్యూయర్ పార్టీ పేరుతోని యువకులు తాగి రాత్రి పూట రోడ్ల పై చిందులు వేస్తూ, వెక్కిలి చేష్టలు చేస్తూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను అపహాస్యం చేయొద్దని బీజేవైఎం జిల్లా మీడియా సెల్ కన్వీనర్ కొత్మీర్ కార్ రామకృష్ణ అన్నారు. పురాణాల ప్రకారం మన నూతన సంవత్సరం ఉగాది అని, పరదేశియులు భారతీయ సంస్కృతి సంప్రదాయాలు కట్టుబాట్లను అనుసరిస్తుంటే ఈ దేశంలో పుట్టి దేశంలో పాశ్చాత్త పోగాడులకు పోయి మన దేశ సంస్కృతిని అనుసరిస్తే మన దేశ మనుగడకే ప్రమాదమని అలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డ వారిని అసలే సహించేది లేదన్నారు. మన సంప్రదాయాలను మనం కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు.

# కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**బోధన్,డిసెంబర్ ప్రభాతవార్త :**

బోధన్ కేంద్రంగా ప్రత్యేక జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బోధన్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారానికి పదో రోజుకు చేరుకున్నాయి. న్యాయవాదులు ముస్కు గంగారెడ్డి, డి.ఆదినారాయణ, పి.శంకర్ లు నేటి దీక్షలో కూర్చోవడం జరిగింది. ఈ దీక్షలను సీనియర్ న్యాయవాది సి.హెచ్.వి.హనుమంతరావు చేతులతో ప్రాంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మారుతి రావు కన్నా, శేఖర్ బోధన్కర్, గిరిధర్ రాజు, అడ్లూరి శ్రీనివాస్, బాణోత్ రమేష్, నాయక్ సాయిలు, తర్ల శంకర్, అజయ్, ప్రకాష్, అనిల్, గంగాధర్ గౌడ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# పంటలపై రైతులకు అవగాహన

**బిక్కనూర్, ప్రభాతవార్త:**

మండలంలోని రామేశ్వర్ పల్లి, మోటాట్ పల్లి గ్రామాలలో రైతులకు బుధవారం వ్యవసాయ అధికారులు పంటలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భూమిలో బాస్మరాన్ని కలిగించు బ్యాక్టీరియా పద్ధతిని రైతులకు వివరించారు. రైతులు బాసర సంబంధించిన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలని వివరించారు. అలాగే పంట మార్పిడి ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని రాధా, వ్యవసాయ విస్తీర్ణ అధి.కారులు అఖిలేష్, వినోద్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ గౌడ యువజన సంఘ జిల్లా కార్యదర్శిగా మిద్దెల నరేందర్ గౌడ్

**బిక్కనూర్, ప్రభాతవార్త:**

తెలంగాణ గౌడ యువజన సంఘం (మోకుదెబ్బ) జిల్లా కార్యదర్శిగా మండలంలోని తిప్పాపుర్ గ్రామానికి చెందిన మిద్దెల నరేందర్ గౌడ్ ను మరియు..జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా భిక్కనుర్ కి చెందిన జేపీ.చంద్ర శేఖర్ గౌడ్ ను జిల్లా గౌరవ అధ్యక్షులు విజయ్ భాస్కర్ గౌడ్ మరియు జిల్లా అధ్యక్షులు బాలగౌని బాబా గౌడ్ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి మెహర్ బాబాగౌడ్ జిల్లా కార్యవర్గంలో స్థానం కల్పిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి. జేపీ.చంద్ర శేఖర్ గౌడ్ మాట్లాడుతూ మాపై ఉన్నటువంటి నమ్మకంతో జిల్లా కార్యవర్గంలో స్థానం కల్పించినందుకు జిల్లా కమిటీ పెద్దలకు మరియు రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు..గౌడ సంఘం అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# పంచాయతీ కార్మికుడు మృతి

**గాంధారి, ప్రభాతవార్త**

గాంధారి మండల కేంద్రానికి చెందిన సంగెం అంజయ్య(49) సంవత్సరాలు. సోమవారం గాంధారి నుండి ఎల్లారెడ్డి వెళ్లే దారిలో బానాపూర్ వద్ద ద్విచక్ర వాహనానికి కుక్క అడ్డు రావడంతో బైక్ పై నుండి జారీ రోడ్డుపై పడడంతో తలకు బలమైన గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో కామారెడ్డికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం అంజయ్య మృతి చెందాడు. అంత్యక్రియలలో గాంధారి మండల సర్పంచ్ మమ్మాయి సంజీవులు, పంచాయతీరాజ్ సెక్రెటరీ నాగరాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో

**ప్రభాతవార్త,ఇందల్వాయి**

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్స్,పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో రాములు నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామాలలో జరుగుతున్న పనుల పైన పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామంలో విలేజ్ పార్క్, వైకుంఠధామాలు, నర్సరీ, ఏవెన్యూ ప్లాంటేషన్, హరితవనాలు, పనులను నాణ్యతతో చేయించి ఆదర్శంగా నిలవాలని సూచించారు. నిర్లక్ష్యం చేసిన వారిపైన ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో కూలీల సంఖ్య పెంచి పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ, ఇంచార్జ్ ఏపీవో రాము, ఇన్చార్జ్ ఈసి సుప్రజా,టిఏ లు మోతీలాల్, కంప్యూటర్ ఆపరేటర్స్ కళ్యాణి పద్మ,ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు మెట్లు పాల్గొన్నారు.